May 2018 మే 2018

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties make anarchy
Duties without rights make slavery*
- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## న్యాయబద్ధమైన వేతన ఒప్పందం జరిగే వరకు పోరాటం ఆగదు - కా॥ శర్మ







**యు**ఎఫ్‌బియు పిలుపు మేరకు మే 30, 31 తేదీలలో జరిగిన దేశవ్యాపిత బ్యాంకు ఉద్యోగుల సమ్మె తెలుగు రాష్ట్రాలలో 100% విజయవంతమైంది. UFBU State Unit ఆధ్వర్యంలో సమ్మె మొదటిరోజు సభ కోఠి లోకల్ హెడ్డాఫీస్ ప్రాంగణంలో జరుగగా, రెండవరోజు సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ ప్రాంగణంలో జరిగింది. రెండు రోజులూ హైదరాబాద్, సికిందరాబాద్ పరిధిలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులూ ఉత్సాహంతో సమ్మెలో పాల్గొనటమే కాక సభలలో కూడా ప్రత్యక్షంగా భాగస్వాములై జయప్రదం చేశారు.

మే 30వ తేదీ కోఠిలో జరిగిన సభకు యుఎఫ్‌బియు తెలుగు రాష్ట్రాల కన్వీనర్, ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, SBISUHC ప్రధాన కార్యదర్శి కా॥వివిఎస్ఆర్ శర్మగారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ.కె.నాగేశ్వర్, మాజీ MLC సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గత వేతన సవరణలో 15% తీసుకొంటే, ఇప్పుడు 2% ప్రతిపాదించటం వెనుక ఆంతర్యాన్ని గ్రహించాలన్నారు. గత 5 సం॥లలో కేవలం పెట్రోల్ రేటు 40% పెరిగిందని, దాని ప్రభావం వల్ల మొత్తం నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయన్నారు. మరోపక్క బ్యాంకుల లాభదాయకత కూడా పెరిగింది. మరి ఇవన్నీ పెరిగినప్పుడు కనీసం 25 శాతం వేతనాల పెరుగుదల ఉండాలన్నారు.

అంతేకాదు వివిధ ప్రభుత్వ పథకాలు, విధానాలవల్ల బ్యాంకు ఉద్యోగులు, అధికారులపై పనిభారం చాలా తీవ్రమైందన్నారు. ఇంకా లోతుల్లోకి వెళితే గత 5 సం॥లలో రాని బాకీలు 3.5 లక్షల కోట్లు. బ్యాంకు ఉద్యోగుల వేతన బిల్లు 70 వేల కోట్లు. అంటే ఇప్పుడున్న వేతనాలను 100% పెంచినా తప్పులేదన్నారు. బ్యాంకులకు లక్షల






**విజయానికైనా, అపజయానికైనా మన పనులు, ఆలోచనలే కారణములు.**






కోట్లు ఎగ్గొట్టిన 32 మంది బందిపోటు దొంగలు కావాలో, కష్టించి పనిచేసి బ్యాంకు అభివృద్ధికి దోహదపడుతున్న 10 లక్షల బ్యాంకు ఉద్యోగులు కావాలో ఐబిఎ తేల్చుకోవాలన్నారు. బ్యాంకు ఉద్యోగులు తమ వేతనాలు పెరిగితే ఆ మేరకు ఇన్‌కంటాక్స్ చెల్లిస్తారు కాబట్టి తిరిగి మరలా ప్రభుత్వ ఖజానాకి వస్తుందని కాబట్టి ఎన్‌పిఎలను ప్రోత్సహించటం కంటే ఉద్యోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించటం వల్ల ప్రభుత్వానికీ లాభమన్నారు.

అందువల్ల ఏ విధంగా చూసినా న్యాయసమ్మతమైన బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఇందుకోసం యూనియన్లు కూడ సోషల్ మీడియాను, ప్రత్యామ్నాయ మీడియాను, టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించటం ద్వారా సమ్మె డిమాండ్లను విస్తృత ప్రజానీకంలోకి తీసుకువెళ్ళాలన్నారు.

కా॥ వివియస్ ఆర్ శర్మ మాట్లాడుతూ 5 సంవత్సరాలకు ఒకసారి వేతనాల పెంపుదల ఉద్యోగులందరి హక్కు అన్నారు. మన గత వేతన ఒప్పందం 2017 అక్టోబర్ 31తో ముగిసింది. సాధారణంగా రెండు సంవత్సరాల తర్వాత గానీ స్పందించని ఐబిఎ, కేంద్ర ప్రభుత్వం ఈసారి వేతన ఒప్పందం విషయంలో అసాధారణ ఆతృత ప్రదర్శించాయి. ఉద్యోగుల్లో ఆశలు కల్పించి తీరా చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చిన తర్వాత 2017 అక్టోబర్ నుండి 2018 ఫిబ్రవరి వరకు మౌనం వహించాయన్నారు.

ఐబిఎతో చివరిసారిగా జరిగిన చర్చల్లో కేవలం 2% వేతన పెంపు ప్రతిపాదిన, స్కేల్ 3 అధికారుల వరకే వేతన చర్చలు వర్తిస్తాయన్న మొ॥అంశాలు ముందుకు తేవటంతో సమ్మె అనివార్యమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జనధన్ ఖాతాలు తెరవటం, పెద్ద నోట్ల రద్దు, ముద్రాలోన్‌లు, అటల్ పెన్షన్ యోజన, ఆధార లింకేజ్‌తోపాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు చెక్కుల చెల్లింపు వరకు అన్ని పథకాలను విజయవంతం చేయటంలోను, ప్రజల వద్దకు చేర్చటంలో బ్యాంక్ ఉద్యోగుల, అధికారుల పాత్ర చాలా ప్రముఖమైనదన్నారు. ఇంత కష్టపడినా కూడ ఐబిఎ 2% ఆఫర్ ఇవ్వటం మొత్తం బ్యాంకింగ్ రంగాన్నే అవమానించటమని యుఎఫ్‌బియు భావించిందన్నారు. అంతేకాక చివరకు చీఫ్ లేబర్ కమీషనర్ కూడ 2% ప్రతిపాదనకు ఆశ్చర్యపోవటమే కాక ఇంత తక్కువ ఆఫర్ ఇవ్వటమేమిటని ఐబిఎ, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధులను ప్రశ్నించారన్నారు.

ఫ్రాడ్ చేసిన వారిని పట్టుకొని బాకీలు వసూలు చేసుకోవటం చేతకాని ఐబిఎ, ప్రభుత్వం వాటిని సాకుగా చూపి వేతన సవరణకు అన్యాయం చేయాలని చూస్తోందని, పేమెంట్ కెపాసిటీ లేదని 2% ఆఫర్ చేయటం దారుణమని భావించిన యుఎఫ్‌బియు రెండురోజుల సమ్మెకు పిలుపు నిచ్చిందన్నారు. ఐబిఎ వైఖరి చూస్తుంటే ఈ రెండు రోజుల సమ్మెతో సమస్య పరిష్కారమవుతుందని భావించలేమని, మనకు న్యాయబద్ధంగా రావలసిన వేతన పెంపు పొందాలంటే అందరం కలిసికట్టుగా మన పోరాటపటిమను ప్రదర్శించటమే మార్గమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సమ్మె పిలుపులు ఉండవచ్చని, వాటిని కూడ విజయవంతం చేయటంలో సభ్యులు ముందుండాలన్నారు.

యుఎఫ్‌బియులో భాగస్వామ్య యూనియన్ BEFIరాష్ట్ర కార్యదర్శి కా॥పి.వెంకట్రామయ్యగారు సమ్మె విజయవంతం చేసినందుకు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏటా బ్యాంకు ఉద్యోగులకు టార్గెట్‌లు పెట్టి 100% దానిని అందుకోవాలని చెప్పే యాజమాన్యం జీతాల పెంపుదలలో మాత్రం 2% ప్రతిపాదించటం దారుణమన్నారు.




**నిలకడలేని మనస్సే మన ఆనందానికి నిజమైన శత్రువు.**

వేజ్ రివిజన్ వచ్చేసరికి ఎన్‌పిఎలు చూపిస్తున్నారని, మరి ఇప్పటివరకు మాఫీ చేసిన లక్షల కోట్ల పారిశ్రామిక ఋణాలకు డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం నిరంతరం అభివృద్ధి దిశలో సాగుతోందని, గత 5 సం॥లలో 125% పెరుగుదల ఉందని, ఇలాంటి అభివృద్ధి ఇంక ఏ రంగంలోను లేదన్నారు. అన్ని పెరామీటర్లలో వృద్ధి వున్నదని, దానిని ఎలా ఖర్చు పెడుతున్నారనేదే తేలాల్సిన అంశమన్నారు.

దేశవ్యాప్తంగా 10 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు రోడ్డు మీదకి వచ్చి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దొంగ నిద్ర నటిస్తోందన్నారు. కాబట్టి దెబ్బలకు అలవాటు పడ్డ దెయ్యం మాటలకు వినదు అన్న చందంగా ప్రభుత్వం ఈ రెండు రోజుల సమ్మెతో దిగిరాదని, ముందు ముందు మరిన్ని సమ్మెలు చోటు చేసుకోనున్నాయని అన్నారు.

ఎఐబిఒఎ తరఫున కా॥ సుక్కయ్య మాట్లాడుతూ గతంలో దేశ ఆర్థిక పరిస్థితి, బ్యాంకింగ్ రంగంపై జరుగుతున్న దాడులు తదితర అనేక అంశాలను వ్యతిరేకిస్తూ యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో అనేక సమ్మెలు జరిగాయని, ఈ రోజు చేస్తున్నది వేతనాల పెంపుదల కోసం జరుగుతున్న సమ్మె అన్నారు. ఇప్పటికే ఎఐబిఒసి పార్లమెంటు సభ్యులకు, ప్రభుత్వానికి, ఐబిఎ, ఆర్‌బిఐ అందరికీ లేఖలు ఇచ్చిందన్నారు. బ్యాంకు అధికారుల మధ్య సీనియర్ మేనేజ్‌మెంట్, జూనియర్ మేనేజ్‌మెంట్ అని రెండుగా చీల్చటానికి ప్రభుత్వం, ఐబిఎ ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇది మనకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, మన డిమాండ్లన్నీ పరిష్కరింపబడే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో సభ్యులందరం కలిసికట్టుగా, పట్టుదలతో కొట్లాడి మెరుగైన 11వ ద్వైపాక్షిక ఒప్పందాన్ని సాధించుకోవాలని కోరుతున్నానన్నారు.

ఎఐబిఒఎ నుండి కా॥అనీల్‌కుమార్ మాట్లాడుతూ ఈ రోజు గ్యాస్ కిరోసిన్ సబ్సిడీ మొదలుకుని ఇళ్ళకు వెళ్ళి ఋణమాఫీ చేయటం, ఎలక్షన్ డ్యూటీల వరకు అన్ని పనులు బ్యాంకు ఉద్యోగులే చేస్తున్నారన్నారు. పనిభారం మూడింతలు పెరిగిందన్నారు. ఎన్‌పిఎ భూతాన్ని చూపి బ్యాంకుల ప్రైవేటీకరణకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు.

ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ అధ్యక్షులు కా॥ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ యుఎఫ్‌బియు ఏ డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టిందో దానికి తమ యూనియన్ పూర్తి మద్దతు తెలియజేస్తోందన్నారు.

రెండవ రోజు సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ వద్ద జరిగిన సమ్మె మీటింగ్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మన ప్రియతమ నాయకుడు ఎస్‌బిఐఎస్‌యుహెచ్‌సి మాజీ ప్రధాన కార్యదర్శి, Former General Secretary, AISBISF & NCBE మరియు మాజీ నేషనల్ కన్వీనర్, యుఫ్‌బియు కా॥ఎమ్.వి.మురళి సభ్యుల పోరాట స్ఫూర్తిని అభినందించారు. ఐబిఎ వారు ఏ ప్రాతిపదికపై 2% ప్రతిపాదించారో ఎవరికీ అర్థం కావట్లేదన్నారు. ఎప్పుడూ వేతన ఒప్పందానికి నానుస్తూ ఉండే ఐబిఎ, ప్రభుత్వం ఈసారి ముందుగానే ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. తీరా చర్చలు ప్రారంభమైన తర్వాత రోజుకొక స్కాం బయటకు తెస్తూ బ్యాంకులు దివాలా తీస్తున్నాయనే సాకును చూపిస్తున్నాయని అనుమానం కలుగుతోందన్నారు.

గత 5 సం॥లలో బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు కనీ వినీ ఎరుగని రీతిలో కష్టపడ్డారని, ఇది దేశంలో ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ రోజున ప్రతి ప్రభుత్వ పథకం బ్యాంకుల ద్వారానే అమలు జరుగుతోందని, ఇది చూసి రాష్ట్ర ప్రభుత్వాలు కూడ మొదలుపెట్టాయన్నారు. బ్యాంకు ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తారని, ఫలితాలు అందరికీ పారదర్శకంగా అందుతాయనే నమ్మకం వారికి ఉండటమే దీనికి కారణమన్నారు. ఐబిఎ మన పోరాట స్ఫూర్తిని పరీక్షిస్తూ ఉంటుందని, అందువలన మన న్యాయపరమైన వేతన పెరుగుదల సాధించేంత వరకు వెనకడుగు వేయొద్దన్నారు.

మరో ముఖ్యమైన అంశం, పై అధికారుల స్కేల్‌ను బట్టి వేతన ఒప్పందానికి డీలింక్ చేస్తామంటున్నారు. ఒక పక్క కొన్ని ప్రైవేట్ బ్యాంక్‌ల ఛైర్మన్‌ల జీతాలు ఎక్కువ, ప్రభుత్వ బ్యాంకుల ఛైర్మన్‌ల జీతాలు చాలా తక్కువ అంటారు. ఇన్సెంటివ్‌ల రూపంలో, ఇన్సూరెన్స్ పేరుతో కొన్ని లక్షలు తీసుకుంటున్నారు. మరి వారి జీతాలు బయటి వారితో పోల్చినప్పుడు మన జీతాలు బయటవారితో పోల్చనవసరం లేదా అని ప్రశ్నించారు.

ఎన్‌పిఎలు, స్కాంలకి అడిక్వేట్ ప్రొవిజన్స్ చేసే వారు 5 సం॥ ఒకసారి వచ్చే వేతన సవరణకు ప్రొవిజన్స్ ప్రక్కన పెట్టలేరా లేక మనసు ఒప్పదా అన్నారు.

ఈ రెండు రోజుల సమ్మె ఆరంభం మాత్రమే అని, మరొకసారి సమ్మెలోకి వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ క్రమంలో ఆఖరి రౌండ్ వరకు పోరాటంలో ఎవరు నిలబడగలుగుతారో వారినే విజయం వరిస్తుందన్నారు. అందువలన బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు యుఎఫ్‌బియు సారథ్యంలో సహనంతో, అప్రమత్తతతో పోరాడి మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించుకొంటారని విశ్వసిస్తున్నానని తెలియజేశారు.

మొత్తం సభా కార్యక్రమమంతా నినాదాలతో, ఉపన్యాసాలతో ఒక సరికొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంది. మండే ఎండను సైతం లక్ష్య పెట్టకుండా యువతీ యువకుల నుండి సీనియర్స్ వరకూ సమావేశం ముగింపు వరకు పాల్గొనటమే కాదు భాగస్వాములవటం సమ్మె తీవ్రతను తెలియజేసింది.

# గుంటూరు కంబైన్డ్ రీజనల్ కమిటీ మీటింగ్




గుంటూరు (అర్బన్ మరియు రూరల్) కంబైన్డ్ రీజనల్ కమిటీ మీటింగ్ గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపము నందు ది.20.05.2018న యూనియన్ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా మొదలైంది. కరతాళ ధ్వనులు మరియు మిన్నంటిన యూనియన్ నినాదాల మధ్య ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్‌గారు మరియు విశిష్ట అతిథిగా కా॥ఆర్. నరేంద్ర కుమార్, డి.జి.ఎస్ హెడ్ క్వార్టర్స్ మరియు మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥విజయ్‌మోహన్, డి.జి.ఎస్. కా॥ ప్రసాద్‌గార్లను మరియు ఇతర మాడ్యూల్ ఆఫీస్ బేరర్లను రీజనల్ సెక్రటరీలు కా॥వెంకటేశ్వర బాబు మరియు కోటిరెడ్డిలు సాదరంగా ఆహ్వానించారు.

ఉత్సాహభరిత పండుగ వాతావరణంలో అధిక సంఖ్యలో హాజరైన సభ్యుల సమక్షంలో 'గుంటూరు రీజనల్ కమిటీ మీటింగ్' జరిగింది. ఇందులో ముఖ్యంగా యువ మహిళా కామ్రేడ్స్ ఇచ్చిన స్లోగన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.

మాడ్యూల్ ఉపాధ్యక్షులు, కా॥విజయ్‌మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్‌గారు తమ ప్రసంగంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కార్మిక రంగంలో మార్పులు, యూనియన్ యొక్క ఆవశ్యకత, నూతన సభ్యులను ఉద్దేశించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలు తెలియజేశారు. యువసభ్యులు నాయకత్వపు లక్షణాలను అలవర్చుకొని యూనిట్ కార్యదర్శులుగా నిర్వర్తించవలసిన విధివిధానాలను క్షుణ్ణంగా తెలియజేశారు. వేతన సవరణల కొరకు సీనియర్ సభ్యులు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. 'విజిలెంట్' పత్రిక, స్లోగన్స్ అనేవి ఎంత అవసరమో యూనియన్‌లో వాటి ప్రాముఖ్యతను చాటి చెప్పారు. కా॥నరేంద్ర కుమార్, డి.జి.ఎస్. హెడ్ క్వార్టర్స్ మాట్లాడుతూ యూనియన్‌ను బలోపేతం చేయటం కొరకు యూనిట్ లెవల్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు హెచ్.ఆర్.ఎమ్.ఎస్, సి.బి.ఎస్.లో వస్తున్న మార్పులు వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

సభనుద్దేశించి మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥పి.ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥ఎన్.శ్రీనివాసాచార్యులు, కా॥పి.వెంకటేశ్వరరావు, రీజనల్ సెక్రటరీలు, కా॥కె.వెంకటేశ్వరరావు, కా॥సుధాకరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥సుభాషిణమ్మ, కా॥దీవన్‌బాబులు ప్రసంగించారు.

ఆ తర్వాత జరిగిన డెలిగేట్స్ సెషన్‌లో అన్ని బ్రాంచీల లోకల్ సెక్రటరీలు తమ తమ బ్రాంచీలలో ఉన్న సమస్యలను వ్యక్తపరిచారు. మాడ్యూల్ సభ్యుల సమస్యలకు నాయకులు వివరణాత్మక సమాధానాలిచ్చారు. సమావేశంలో ఆద్యంతము సభ్యులందరూ క్రమశిక్షణతో పాల్గొని సభను జయప్రదం చేశారు.

## అభినందనలు

MCEME, సికింద్రాబాద్ శాఖలో స్పెషల్ అసోసియేట్‌గా పనిచేస్తున్న శ్రీమతి వనజ చేసిన కృషికి గుర్తింపుగా రక్షణ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం నుండి అభినందన లేఖను అందుకున్నారు. ఆమెకు విజిలెంట్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

రక్షణ మంత్రిత్వశాఖ (ఫైనాన్స్) ఆధ్వర్యంలోని CGDA లో పనిచేస్తున్న MCEME ఆర్మీ సైనికుల ఖాతాలలో సుమారు 6.9 కోట్ల IT డిమాండ్ రూపంలో ఔట్‌స్టాండింగ్‌లో ఉన్నాయి. సరైన PAN నెంబర్ల సమాచారం లేకపోవటంతో PAO ఆఫీసు వారు వారికి చెల్లించ లేకపోతున్నారు. అందువలన మన MCEME బ్రాంచి సహకారాన్ని కోరారు.

ఈ క్రమంలో శ్రీమతి వనజకు PAN నెంబర్లు గుర్తించి, కరెక్ట్ చేసే ప్రత్యేక అసైన్‌మెంట్‌ను బ్రాంచి మేనేజర్ అప్పగించారు. ఆమె తన అద్భుత కృషి, ప్రతిభతో 546 PAN నెంబర్లు కరెక్ట్ చేయటం వలన PAO వారు 3 కోట్లకు పై చిలుకు బకాయిలు చెల్లించగలిగారు. అంతేకాదు, దీని ఫలితంగా 371 మంది ఆర్మీ సైనికులు తమ ఆదాయపన్నును సక్రమంగా చెల్లించగలిగారు.

శ్రీమతి వనజ పనితనానికి, నిబద్ధతకు బద్ధులైన అడిషనల్ సిడిఎ, PAO(ORs), EME ప్రశంశాపత్రాన్ని, రూ.1500/- CSD గిఫ్ట్ ఓచర్‌ను అందజేశారు.

ప్రతిభ, నిబద్ధతకు ఎప్పుడూ సరైన గుర్తింపు లభిస్తుందనటానికి ఈ సంఘటన ఒక నిదర్శనం. శ్రీమతి వనజకు SBISUHC మరియు విజిలెంట్ ప్రత్యేక అభినందనలను తెలియజేస్తున్నాయి.

**న్యాయం చేయటంలో ఆలస్యం చేయటమంటే ఒక విధంగా అన్యాయం చేయటమే.**

# CURRY LEAVES BENEFITS: USE KADI PATTA FOR YOUR HEALTH, BEAUTY AND HAIR

**Curry leaves benefits: use these herbs for your health, beauty and hair! Make sure you use these herbs in your daily diet**

Curry leaves are widely used in the Indian kitchens in curries, rice, snacks, etc. They are known for their aromatic and distinctive flavour; however, they have more than just appetite-tickling flavour. These leaves are said to have various health and beauty benefits to offer. Curry leaves are herbs that are known to have essential nutrients that help in conditions like weight loss, blood pressure, indigestion, anaemia, diabetes, acne, hair loss, etc. These aromatic leaves also known as kadi patta, have nutrients like copper, calcium, phosphorus, fibre, carbohydrates, energy, magnesium and iron. They also possess many types of vitamins like vitamins A, B, C and E and amino acids beneficial for health.

**Health Benefits of Curry Leaves**

Here are some health benefits of curry leaves that will convince you to add them in to your diet.

**1. Have antioxidants**

Curry leaves have antioxidants that fight the cell damaging free radicals in the body and keep the body from any health problem. Most illnesses are caused by infections or involve oxidative cell damage at some point or the other. Curry leaves come packed with carbazole alkaloids, compounds that have antioxidant, anti-bacterial and anti-inflammatory properties.

**2. Curry leaves can heal wounds and burns**

Curry leaves are said to have alkaloids that help heal wounds that are not too deep. They have similar curative effects on boils, itchy or inflamed skin, and mild burns. A paste made from curry leaves can serve as an antiseptic.

**3. May help in losing weight**

Munching on curry leaves as snacks or simply adding them in your healthy meals may help in losing weight. Curry leaves are said to reduce the body fat, thus helping you shed some kilos.

**4. May help in keeping diabetes in check**

Studies have shown that curry leaves protein insulin-producing cells of the pancreas from free radical damage. Plus they have a sugar lowering effect; thanks to the presence of minerals like iron, zinc and copper, all of which are known to stimulate the pancreas.

**5. Help sharpen your memory**

Curry leaves have shown to sharpen your memory and reduce the effects of conditions like amnesia or loss of memory.

**6. Helps relieve morning sickness and nausea**

Curry leaves help increase digestive secretions, thereby relieving nausea, vomiting and morning sickness. The aromatic flavour may contribute as well.

**7. Good for the eyesight**

Many claim that it may be good for your eyesight; thanks to the presence of vitamin A that help promote the eye cornea, the transparent layering that covers the eye.

**Curry Leaves for Beauty and Hair**

The anti-microbial properties present in the curry leaves and the presence of vitamin A and C help make these herbs great for the skin. Whether you eat them or apply them externally, curry leaves are super beneficial for your skin.

**Curry Leaves for Hair**

Curry leaves are known to be great for your hair and scalp. Use yogurt and curry leaves together to make an amazing mix for your rough and damaged hair. You can also add some mustard or coconut oil to curry leaves paste and use it on your hair and scalp for strong hair.

Go on and add curry leaves in your diet or apply them on your skin and hair and extract all the goodness from them!

## FASCINATING FACTS

- Heaviest coin was the Swedish ten daler which weighed over 20 kg.
- The smallest coin of all times is the Nepalesejawa that weighed 0.014 gms.
- Paper money was first used in China and the name of the note was Jiaozi.
- In India, all the rupee notes have the signature of the Governor of the Reserve Bank of India. However, the one rupee note carried the signature of the Secretary to the government, Department of Finance. It was the only actual rupee note, all other notes are in the form of a promise made by the Governor of Reserve Bank of India.
- The one hundred Russian rouble note was called the 'horse blanket', because of tits vast size. It was issued in the years leading up to the Russian Revolution, in the 1900's and continued to be issued even after the resolution.
- The largest paper note was issued in China during the Ming dynasty. It was 33 cms long and 23 cms wide and shaped like a towel.
- The highest value bank notes in circulation was the US $ 10,000.

## WOW-WOMAN OF WONDER



### JESSICA COX

She was born without arms, but with a great spirit which made her world's first licensed armless pilot, as well as the first armless black-belt in the American Taekwon-Do Association. She is Jessica Cox, who is not less than a living miracle.

Born in 1983 in Arizona, Cox holds a Bachelor's degree in psychology from the University of Arizona. She uses her feet to do things as most people use their hands and she is also very much able in other things like, to drive a car (she has an unrestricted license and drives a car without modifications), to type on a keyboard (25 words per minute), to pump her own gas, and to put in and remove her contact lenses. She is also a former dancer and double black belt in martial art. Jessica was introduced to Taekwondo by her parents when she was 10 years old, to further develop her self-confidence and at the age of 14, she earned her first black belt at the International Taekwon-Do Federation. In college, she resumed her interest in martial arts, joined the American Taekwon-Do Association and secured a second black belt. She is the first woman without arms to achieve that feat in the United States. She is also a certified Scuba diver. She is now an international motivational speaker.

### NOT DISABLED BUT DIFFERENTLY ABLED

Jessica Cox was born without arms. The doctors do not know why she was born "differently-abled." But she does. Jessica has made achievements with her feet that most people only dream of. Now she shares her story with people around the world.

Born in 1983 in Sierra Vista, Arizona, Jessica has learned to live her life with her feet. There were many questions at the time about whether Jessica would be able to live a "normal" life. However, Jessica's father has said he never shed a tear about her birth condition. He had full confidence in her potential. With the support of her parents and family, Jessica became confident in herself as an adult and continued to explore the world with her feet.

After graduating from high school, Jessica attended the University of Arizona where she earned a bachelor's degree in Psychology. When talking about her degree, she frequently explains that psychology credits the way people think has a greater impact on their lives than a physical limitation.

During college, Jessica found an ATA Martial Arts club and resumed training in the sport of Taekwondo. Even though Jessica already had one black belt in a different style, she had to relearn all of the color belt material. The instructors created a curriculum that would be accessible to any future armless students. Jessica then became the first armless person to earn a black belt in the ATA.

Jessica's most famous accomplishment was learning how to fly. It took three states, four airplanes, two flight instructors and a discouraging year to find the right aircraft: a 1946 415C Ercoupe Airplane. She received the Guinness World Record for being the first person certified to fly an airplane with only their feet.

Jessica now works as a motivational speaker. Jessica enjoys continuing to take on new challenges, the latest of which are slacklining and rock climbing. She gives back to the global disability community as the Goodwill Ambassador for the Nobel Prize winning NGO Handicap International. As a personal passion, she mentors children with limb differences and their parents.

### AWARDS & ACCOLADES

- Plane and Pilot Magazine's 10 Best Pilots, 2013
- Inspiration Award for Women: Most Aspirational, 2012 USA; Inspiration International, 2013 UK
- Guinness World Record: The First Armless Person



in the World Ever to Have Obtained a Pilot's License, 2011

- AOPA LIVE Pilots Choice Award 2010: Most Watched Female Aviator
- Published in Ripley's Believe It or Not, 2009

On October 10, 2008, she earned her pilot's license after three years of training, and was qualified to fly a light-sport aircraft to the altitude of 10,000 feet. Jessica received her flight training through an Able Flight scholarship and soloed under the instruction of Parrish Traweek. Born without arms. Only pilot in this world to fly an air-plane using her feet. First armless black-belt at the International Taekwon-Do Federation. Winner of Inspiring awards for Women 2012. For the first time, she flew in a single engine airplane via Wright Flight. The plane she was flying is called an Ercoupe and it is one of the few air-planes to be made and certified without pedals. Without rudder pedals Jessica is free to use her feet as hands. She took three years, instead of the usual six months to complete her light-weight aircraft license. She had practised 89 hours of flying and became the first pilot with no arms.

In 2015 Cox published an autobiographical self-help book, Disarm Your Limits in order to inspire people to overcome their own challenges through the lessons she has learned in her life.

YES ,IT IS THE RIGHT TIME TO DISARM YOUR LIMITS LADIES!!!

**K. Shravya Rav,** Vigilant Committee Member

## SBI STARTS NEW FINANCIAL YEAR WITH CLEANER SLATE

**While balance sheet clean-up led to a ₹77 bn loss in Q4, analysts say worst seems over.**

Despite State Bank of India (SBI) reporting its highest quarterly loss of 77.2 billion in the January-March 2018 period (Q4), its share price surged 3.7 per cent to 254.15. Even as some key financial parameters also worsened, other data points made investors believe that the bigger stress for SBI is now behind.

First, of the total corporate slippages (loans turning bad) of 290.4 billion, 60 per cent was from the stressed pool with the remaining stressed assets put under the 'watch list'. The Reserve Bank of India's (RBI's) new non-performing assets (NPAs) rules, issued in February, require banks to recognise stressed assets as NPAs. Thus, while there was a 1.3 fold sequential rise in slippages in Q4, the stressed pool no longer exists. Overall, even as the watch list (loans with potential to turn bad) was up 2.5 times (at 258 billion) sequentially, the total worrisome assets (net NPAs, watch list, etc) dropped to 6.7 per cent of advances in Q4 from 8.5 per cent in the December quarter (Q3). SBI also expects not more than 60 per cent of the watch list turning NPAs.

Second, higher provisioning with special mention accounts (SMA)-1 and 2 on the watch list that demand 5-10 per cent additional provisioning and for National Company Law Tribunal (NCLT) accounts provides additional comfort. SMA-1 and 2 accounts give early signs of default, before 90 days. SBI provided 56 per cent for NCLT-1 and 75 per cent for NCLT list-2, which largely covers the amount that may not get recovered. Overall provision coverage ratio (PCR) at 66.2 per cent as of March 2018 is also a good improvement amid higher NPAs. "Even if we assume the entire watch list turns NPA, the given PCR seems reasonable," says Manish Oswal, senior analyst at Nirmal Bang Securities.

NCLT-1 accounts are likely to get resolved by September 2018. Some may face lower haircut, improving earnings potential due to write-back of additional provisions made, and reducing NPA ratios.

SBI, as of March 2018, had 9.7 per cent (of total advances) exposure to the power sector. Though down from 10.3 per cent in Q3, it can be a pain area if the sector woes aren't resolved soon. SBI, however, has started increasing the share of retail loans (57 per cent as of March 2018), less risky than corporate ones. Also, the share of investment-grade corporate accounts (low default probability) went up.

Even the management's guidance of less than 1.1 per cent credit cost by FY20, way lower than 3.6 per cent in FY18 and two per cent guided earlier, suggests asset quality improvement going ahead. Meanwhile, the bank expects credit growth of 10 per cent and net interest margin of 2.8 per cent for FY19, an improvement over FY18.

*Courtesy :* **Business Standard**

## e-CIRCULARS ISSUED DURING APRIL - 2018

"SBI QUICK (MISSED CALL & SMS BANKING) INTRODUCTION OF“ NEW FEATURE: CHEQUE BOOK REQUEST"
NBG/PBU/PREM-GEN/1/2018 - 19 DATED 04/04/18

"SUMMARY OF E-CIRCULARS ISSUED– FY 2017-18 HUMAN“ RESOURCES DEPARTMENT"
CDO/P&HRD-CM/3/2018 - 19 DATED 04/04/18

"KNOW YOUR CUSTOMER (KYC) NORMS MANDATORY USE OF “E-KYC /BIO-METRIC FUNCTIONALITY IN RESPECT OF HOME LOANS“ AND HOME RELATED LOANS AT RACPCS/RASMECS/NON-BPR“ BRANCHES"
NBG/RE,H&HD-HL/1/2018 - 19 DATED 05/04/18

SUMMARY OF CIRCULARS ISSUED DURING THE YEAR 2017-18
NBG/PBBU/NRI-GEN/2/2018 - 19 DATED 05/04/18

STAFF: OFFICERS WORK FROM HOME POLICY
CDO/P&HRD-PM/5/2018 - 19 DATED 06/04/18

"STAFF: AWARD TREATMENT AT PLACES OTHER THAN THE “HEADQUARTER"
CDO/P&HRD-PM/7/2018 - 19 DATED 07/04/18

"PROJECT - HRMS: ROLL OUT OF NEW SERVICE: DASHBOARD “FOR EMPLOYEES DIED IN SERVICE"
CDO/P&HRD-PM/8/2018 - 19 DATED 11/04/18

INTEREST RATES FOR SMALL SAVINGS SCHEMES
NBG/GAD-NBG/1/2018 - 19 DATED 12/04/18

PROHIBITION ON DEALING IN VIRTUAL CURRENCIES(VCS)
NBG/AGNYBKG-RBI-I/1/2018 - 19 DATED 12/04/18

"EDUCATION LOANS FOR STUDIES ABROAD CLARIFICATION ON “OUTWARD REMITTANCE"
NBG/PBU/PL-EDUCATION/1/2018 - 19 DATED 13/04/18

"NON-FINANCIAL SERVICE (NFS) REQUESTS INTRODUCTION OF “STANDARD CUSTOMER REQUEST FORM (CRF)"
R&DB/CS&NB-DIGITAL BA/1/2018 - 19 DATED 16/04/18

"CURRENT ACCOUNT CAMPAIGN CAMPAIGN PERIOD 23.04.2018 “TO 31.07.2018 WAIVER OF (I) CASH HANDLING CHARGES (II) CASH “PICK UP CHARGES (EXCLUDING AGENCY CHARGES)"
NBG/TBU-LTP/2/2018 - 19 DATED 18/04/18

"MASTER CIRCULAR ON HOME LOANS UPDATED VERSION UPTO “31.03.2018"
NBG/RE,H&HD-HL/4/2018 - 19 DATED 19/04/18

MORATORIUM PERIOD IN LOANS
CCO/CPPD-ADV/10/2018 - 19 DATED 20/04/18

LOAN POLICY FOR 2018-19
CCO/CPPD-ADV/9/2018 - 19 DATED 20/04/18

"INDUSTRIAL DISPUTES ACT, 1947 DECLARATION OF BANKING“ INDUSTRY AS A PUBLIC UTILITY SERVICE"
CDO/P&HRD-IR/9/2018 - 19 DATED 20/04/18

"PERSONAL BANKING ADVANCES LOAN AGAINST BANK’S TIME “DEPOSITS SANCTION OF LOANS THROUGH LOS FOR ABOVE “RS.50 LAC"
NBG/PBU/PL-TDRLOANS/2/2018 - 19 DATED 20/04/18

"REHBU: HOME LOANS INTRODUCTION OF NEW PRODUCT“ “SMART HOME TOP-UP LOAN”"
NBG/RE,H&HD-HL/5/2018 - 19 DATED 20/04/18

"REHBU: INTEREST RATES STRUCTURE NEW PRODUCT CODES IN “CBS AND CLARIFICATION"
NBG/RE,H&HD-HL/6/2018 - 19 DATED 20/04/18

"MASTER CIRCULAR ON CHARGES- OVERHEADS: REPORTING & “CONTROL"
NBG/S&P-SP/1/2018 - 19 DATED 20/04/18

"NRI SERVICES: OTP FOR INB TRANSACTIONS ON REGISTERED “EMAIL ADDRESS FOR NRI CUSTOMERS ON FIRST INSTANCE"
NBG/PBBU/NRI-GEN/7/2018 - 19 DATED 21/04/18

"AADHAAR ENROLMENT AND UPDATE CENTRES, POLICY FOR “ENFORCING OF AADHAAR (ENROLMENT AND UPDATE)“ REGULATIONS, 2016"
NBG/FIMF-AADHAAR/3/2018 - 19 DATED 23/04/18

HINDI VERSION OF SB AOF
NBG/PBU/LIMA-SB/3/2018 - 19 DATED 24/04/18

MASTER CIRCULAR-GOLD LOANS
NBG/PBU/OPS-GOLD LOAN/1/2018 - 19 DATED 25/04/18

"VOLUNTARY RETIREMENT / RESIGNATION: CAPTURING OF “FEEDBACK FROM SEPARATING EMPLOYEES AND INTERVIEWER’S“ COMMENT IN HRMS"
CDO/P&HRD-PM/10/2018 - 19 DATED 26/04/18

PERSONAL LOAN AGAINST PROPERTY: MODIFICATIONS
NBG/RE,H&HD-LAP/7/2018 - 19 DATED 26/04/18

"MASTER CIRCULAR MONEY TRANSFER SERVICE SCHEME (MTSS) “WESTERN UNION FINANCIAL SERVICES (WU)"
NBG/PBU/LIMA-MTSS/4/2018 - 19 DATED 27/04/18

PMAY-CLSS (URBAN) : MODIFICATIONS
NBG/RE,H&HD-HL/8/2018 - 19 DATED 27/04/18

HOME TOP UP LOANS : MODIFICATIONS
NBG/RE,H&HD-HOME TOP/9/2018 - 19 DATED 27/04/18

T-25 (TARGET-25%) : HOME LOAN CAMPAIGN
NBG/RE,H&HD-HL CAMPA/10/2018 - 19 DATED 27/04/18

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.